MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 289 | సోమవారం 11 ఆగస్టు 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# ఆర్డీటీ కోసం కదిలిన దండు



- హోం మంత్రి అమిత్ షాని కలిసిన ఎమ్మెల్యేలు, ఎంపీలు.. కేంద్ర మంత్రి, ఏపీ ఎంపీలతో కలిసి అమిత్ షాకి విజ్ఞప్తి
- ఆర్డీటీకి విదేశీ విరాళాల అంశంపై చర్చ
- జిల్లాకు ఆర్డీటి అందిస్తున్న సేవల గురించి అమిత్ షాకు వివరించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు నేతలు






## సానుకూలంగా స్పందించిన హోం మంత్రి అమిత్ షా

**అనంతపురం**

ఆర్డీటీ సంస్థకు ఏఫ్.సి.ఆర్.ఏ నూతన రిజిస్ట్రేషన్ రెన్యూవల్ కోసం అనంతపురం జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రత్యేక చొరవ చూపి ఢిల్లీకి చేరుకున్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు ఐకమత్యంగా ఆర్డిటి కోసం కదిలారు కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిశారు. గత కొన్ని నెలలుగా ఆర్డీటీకి విదేశాల నుంచి వచ్చే నిధులు ఆగిపోవడంతో ఆ సంస్థ అందించే సేవా కార్యక్రమాలపై ప్రభావం - మిగతా3లో







# శభాష్ సానా సతీష్ బాబు

## నెరవేరిన కాకినాడ వాకర్స్ కల



**అంకుశం ప్రతినిధి విజయవాడ ఆగస్టు 11**

కాకినాడ పట్టణంలో ఉదయం వాకింగ్ చేయాలంటే చాలామంది క్రీడాకారులు వాకర్సు సీనియర్ సిటిజన్స్ చాలా రోజులుగా ఇబ్బందులు పడే పరిస్థితి ఎక్కడ వాకింగ్ చేయాలన్న సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఈ విషయాన్ని గమనించిన క్రీడాకారుడు రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ - మిగతా2లో



# మహిళలకు 'ఉచిత బస్సు'.. వైకాపా ఓర్చుకోలేకపోతోంది

### ఏపీ రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

### మహిళలకు మేలు చేస్తుంటే జగన్ సొంత మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారు

**అమరావతి**

గత ప్రభుత్వం ఆర్టీసీని విచ్ఛిన్నం చేసిందని ఏపీ రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మండిపడ్డారు. అన్ని ఒడిదొడుకులను ఓర్చుకొని కూటమి ప్రభుత్వం మహిళలకు స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తుంటే వైకాపా ఓర్చుకోలేకపోతోందన్నారు. మహిళలకు మేలు చేస్తుంటే జగన్ సొంత మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి తల్లికి, చెల్లికి లబ్ధి చేకూరుస్తామన్నారు. పథకం అమలుకు - మిగతా3లో

## సరుకు రవాణా మార్గాలకు

# కేరాఫ్ ఏపీ

- కార్గో హ్యాండ్లింగ్ కోసం లాజిస్టిక్స్ కార్పోరేషన్
- ఎకనమిక్ హబ్‌గా పోర్టులు-ఎయిర్ పోర్టులు



**అమరావతి**

ఏపీతో పాటు పొరుగు రాష్ట్రాల సరకు రవాణాను నిర్వహించేందుకు లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఓడరేవులు, విమానాశ్రయాలు, రహదారులు, రైలు, అంతర్గత జల రవాణా మార్గాల ద్వారా చేపట్టే సరకు రవాణాను ఈ కార్పోరేషన్ ద్వారానే నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పరిశ్రమలు, మౌలిక సదుపాయాలపై సమీక్షించారు. ఎయిర్ పోర్టులు-పోర్టుల అభివద్ధి, మారిటైం పాలసీలో తీసుకురావాల్సిన మార్పులు, లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడు తూ.. ఎయిర్ పోర్టుల నుంచి పెద్ద ఎత్తున కార్యకలాపాలు జరుగుతున్నాయి. ప్రతి పోర్టు, ఎయిర్ పోర్టుల సమీప ప్రాంతాలను ఆర్ధిక కేంద్రాలుగా అభివద్ధి చేయాలి. ఓడరేవులు, విమానాశ్రయాలకు అనుసంధానించేలా శాటిలైట్ టౌన్ షిప్పులను అభివద్ధి చేయాలి. దీనివల్ల - మిగతా3లో

# తుంగభద్ర వారియర్స్ పై అమరావతి రాయల్స్ అద్భుత విజయం

GMR APL ANDHRA PREMIER LEAGUE

**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి విశాఖపట్నం ఆగస్టు 11**

తుంగభద్ర వారియర్స్ పై అమరావతి రాయల్స్ ఐదు వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని నమోదు చేసింది మొదట బ్యాటింగ్ చేసిన తుంగభద్ర వారియర్స్ నిర్ణత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 188 పరుగులు చేయగా 189 పరుగుల విజయ లక్ష్యంతో బరిలో జరిగిన అమరావతి రాయల్స్ 19.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 193 పరుగులు సాధించి లక్ష్యాన్ని చేదించి 5 వికెట్ ల తేడా తో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్ -4 లో భాగంగా సోమవారం జరిగిన మ్యాచ్ -6 లో కాపిటల్స్ అమరావతి రాయల్స్ తుంగభద్ర వారియర్స్ తోలపడ్డాయి. - మిగతా2లో









# తుంగభద్ర వారియర్స్ పై అమరావతి రాయల్స్ అద్భుత విజయం

-మొదటిపేజీ తరువాయి

ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిపోయి తొలిత బ్యాటింగ్ చేసిన తుంగభద్ర వారియర్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 188 పరుగులు సాధించింది తుంగభద్ర వారియర్ జట్టులో ప్రశాంత్ 39 బంతులలో 3 సిక్సులు 3 ఫోర్ ల సహాయంతో 59 పరుగులు సాధించగా , కెవి శశి కాంత్ 16 బంతులలో 3 సిక్సులు 1ఫోర్ సహాయంతో 36 పరుగులు, కే. ఆనంద్ 17 బంతుల్లో 3 సిక్స్ ల సహాయంతో 32 పరుగులు , జట్టు కెప్టెన్ మనుదీప్ 29 బంతుల్లో 2 ఫోర్ లతో 28 పరుగులుయ్ సాధించి జట్టు గౌరవప్రదమైన స్కోర్ సాధించడం లో కీలక పాత్ర పోషించారు. అదేవిధంగా క్యాపిటల్ అమరావతి రాయల్స్ జట్టు బౌలర్లు జి.మల్లికార్జున 2 రెండు, కార్తీక్ రామన్ 2 రెండు వికెట్లు పడగొట్టగా బండారు అయ్యప్ప , బి.వినయ్ కుమార్ ఒక్కొక్క వికెట్ పడగొట్టారు.

అనంతరం 189 పరుగుల విజయలక్ష్యం తో బరిలో దిగిన అమరావతి రాయల్స్ ఆరంభంలో త్వర త్వరగా వికెట్లు కోల్పోయి 35 పరుగులకు 3 వికెట్లు నష్టపోగా 4వ వికెట్ కు శ్రీరామ్ వెంకట రాహుల్ , ఎర్ర సందీప్ లు 56 బంతుల్లో 76 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని అందించారు. వీరితో పాటు మ్యాచ్ చివర్లో ఎస్ డి ఎన్ వి ప్రసాద్, పెన్మత్స పాండురంగరాజు 23 బంతులలో 73 పరుగులతో భాగస్వామ్యం నమోదు చేసి జట్టు విజయాన్ని ఖరారు చేశారు. 35 పరుగులకు మూడు వికెట్లు కోల్పోయి తీవ్ర కష్టాల్లో ఉన్న కాపిటల్స్ అమరావతి రాయల్స్ ను శ్రీరామ్ వెంకట రాహుల్ 37 బంతులలో 6 సిక్స్ లు 2 ఫోర్ లతో 61 పరుగులు, ఎర్ర సందీప్ 31 బంతులలో 1 సిక్స్ 3 ఫోర్ లతో 33 పరుగులు ఎస్ డి ఎన్ వి ప్రసాద్ 19 బంతులలో 4 సిక్సలు , 2 ఫోరులతో 42 పరుగులు సాధించగా చివరిలో బ్యాటింగ్ దిగిన పెన్మాత్స పాండురంగరాజు కేవలం 12 బంతుల్లో 4 సిక్స్ లు, 2 ఫోర్ ల సహాయంతో 39 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడి మరో ఐదు బంతులు మిగిలి ఉండగానే కాపిటల్స్ అమరావతి రాయల్స్ ను విజయతీరాలకు చేర్చాడు. తుంగభద్ర వారియర్స్ బౌలర్లలో కె.వి.శికాంత్ 2 వికెట్లు సౌరబ్ కుమార్, తోషిత్ యాదవ్, చీపురుపల్లి స్టీఫెన్ ఒక్కొక్క వికెట్టు తీసుకున్నారు. అత్యధిక వేగంగా 12 బంతులలో 39 పరుగులు చేసిన పెన్మత్స పాండురంగరాజుకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. పెన్మత్స పాండురంగరాజుకు



మెడల్, పదివేల రూపాయల చెక్కును ఏసీఏ కౌన్సిలర్ విష్ణు దంతు అందించారు. పవర్ ఫుల్ స్ట్రైకర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్నపెన్మత్స పాండురంగరాజుకు కు కంకటాల గ్రూప్ ఎమ్.డి కంకటాల మల్లిక్ పదివేల రూపాయల చెక్కును అందించారు. బెస్ట్ ఎకానమీ అవార్డ్ అందుకున్న సి.సిద్దార్థ కు పదివేల రూపాయల చెక్కు ఎపీఎల్ గవర్నింగ్ సభ్యులు అస్కార్ వినోద్ అందించారు. క్యాచ్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్న మహీప్ కుమార్ కు పదివేల రూపాయల చెక్కు అమరావతి రాయల్స్ సి.ఈ.వో సాయి యశ్వంత్ అందించారు

**తుంగభద్ర వారియర్స్ స్కోర్ వివరాలు : ఎమ్.శ్రీ. సామన్య దత్తు 2 (6 బంతులు),**
సి.ఆర్.జ్ఞానేశ్వర్ 8 (7బంతులు 1ఐ4), కె.మహీప్ కుమార్ (కెప్టెన్ ) 28 (29 బంతులు 1ఐ4) ,
డి.బి. ప్రశాంత్ 59 (39 బంతులు 3ఐ6 3ఐ4), గుత్తా రోహిత్ 10 (5 బంతులు 1ఐ6), కంచెర్ల ఆనంద్ జోశయ్య 32 (17 బంతులు 3ఐ4 ), కె.వి. శశికాంత్ 36 (16 బంతులు 3ఐ6 1ఐ4) నాటౌట్ , చెన్ను సిద్దార్థ 7 (2 బంతులు 1ఐ6)
ఎక్స్ట్రాలు : వైడ్స్ -4 , నో బాల్స్ -1, లెగ్ బైస్ -1క్యాపిటల్ అమరావతి రాయల్స్ బౌలింగ్ వివరాలుజి.మల్లికార్జున 4-32-2బండారు అయ్యప్ప 4-37-1బి సంతోష్ కుమార్ 4-33-0
బి.ఎస్.వినయ్ కుమార్ 4-35-1
ఐ కార్తీక్ రమణ్ 4-50-2
ఋఋఋఋఋఋఋఋ-
క్యాపిటల్ అమరావతి రాయల్స్ బ్యాటింగ్ వివరాలు :
హనుమ విహారి 9 (10 బంతులు 1ఐ4 ), కె.కరణ్ షిండే 6 (4 బంతులు), ఎమ్. ప్రశాంత్ 2 (2 బంతులు),
ఎస్.వి.రాహుల్ 61 (37 బంతులు 6ఐ6 2ఐ4 ), వై సందీప్ 33 (31 బంతులు 1ఐ6 3ఐ4 ), ఎస్.డి.ఎన్.వి ప్రసాద్ (వికెట్ కీపర్) 42 (19 బంతులు 4ఐ6 2ఐ4) నాటౌట్ , పి పాండురంగరాజు 39 (12 బంతులు 4ఐ6 2ఐ4) నాటౌట్
తుంగభద్ర వారియర్స్ బౌలింగ్ వివరాలు సి.హెచ్. స్టీపెన్ 4-47-1

# 30 ఏళ్ల తర్వాత పులివెందుల ఉపఎన్నిక

**కడప :** వైఎస్ఆర్ కడప జిల్లాల్లోని పులివెందుల గ్రామీణ, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాల ఉప ఎన్నికలు అసెంబ్లీని తలపిస్తున్నాయి. అధికార టీడీపీ , వైఎస్ఆర్సీపీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో హైటెన్షన్ నెలకుంది. ఆగస్టు 12న పోలింగ్ జరగనుండగా.. ఆదివారం సాయంత్రం 5 గంటలతో ప్రచారానికి తెరపడనుంది. దీంతో తెరవెనుక రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. గడచిన మూడు దశాబ్దాల్లో పులివెందుల జెడ్పీటీసీ సీటుకు ఒకసారి మాత్రమే ఎన్నికలు జరిగాయి. 1995, 2006, 2013, 2021లో ఎన్నిక ఏకగ్రీవమైంది. చివరిగా 2001లో మాత్రమే ఎన్నిక జరగడం గమనార్హం. ప్రస్తుతం జరుగుతోన్న ఎన్నికలతో ఏకగ్రీవాలకు తెరపడింది. ఈ స్థానం వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంతగడ్డ కావడంతో ఆ పార్టీకి సవాల్‌గా మారింది. పోలింగ్‌కు సమయం దగ్గరపడుతుండటంతో ప్రలోభాలకు తెరలేచింది. ఇరు పార్టీలూ బేరసారాలకు తెరతీసినట్టు తెలుస్తోంది. ఒక్కో ఓటుకు రూ.10 వేలు ఇవ్వడానికి సిద్దమైనట్లు సమాచారం. పులివెందుల, ఒంటిమిట్ట సిట్టింగ్ స్థానాలు గతంలో వైఎస్ఆర్సీపీవే. అధికార, ప్రతిపక్షాల పోటాపోటీ ప్రచారాలతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు. భారీ ఎత్తున భద్రతను ఏర్పాటుచేసి.. నిరంతరం డేగ కళ్లతో నిఘా ఉంచారు. ముఖ్యంగా పులివెందులలో పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నారు. పులివెందుల మున్సిపాల్టీలో కలిసిన గ్రామాలు మినహా మిగతా ఐదు ఎంపీటీసీ స్థానాల పరిధిలో ఉప-ఎన్నిక జరుగుతోంది. ఇక్కడ కూటమి అభ్యర్థిగా లతా రెడ్డి.. వైఎస్ఆర్సీపీ నుంచి తుమ్మల హేమంత్ రెడ్డి బరిలో ఉండగా.. 10,601 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇక, ఒంటిమిట్టలో తొమ్మిది ఎంపీటీసీ స్థానాల పరిధిలోని 24,606 మంది ఓటేయనున్నారు. ఈ ఉప-ఎన్నికలో పలువురు స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వారి భద్రతపై అనుమానాలు వ్యక్తం చేయడంతో పోలీసులు వారికి రక్షణ కల్పిస్తున్నారు. కాగా, అధికార పార్టీకి పోలీసులు, అధికారులు కొమ్ముకాస్తున్నారని వైసీపీ ఆరోపిస్తోంది. పోలింగ్ బూత్‌లను మార్చేశారని, గ్రామాల్లో ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయలేదని ఆరోపణలు చేస్తోంది. దీనిపై ఆ పార్టీకి చెందిన నేతలు విజయవాడలో ఆందోళనకు దిగారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆఫీసు ఎదుట ధర్నా నిర్వహించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే, డీజీపీ కార్యాలయానికి కూడా వెళ్లి దీనిపై ఫిర్యాదు చేశారు.

**పులివెందుల ఎన్నిక బాయ్ కాట్ చేస్తారా**




వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంచలన నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈరోజు రేపట్లో పార్టీ తన నిర్ణయాన్ని వెల్లడించే అవకాశముందని తెలిసింది. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక ఈ నెల 12వ తేదీన జరగనుంది. ఎన్నికల ప్రచారానికి తెరపడనుంది. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికను ఇటు టీడీపీ, అటు వైసీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కడప జిల్లాలో రెండు చోట్ల ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. ఒకటి పులివెందుల కాగా, మరొకటి ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నిక. పులివెందుల నియోజకవర్గం జగన్ సొంత నియోజకవర్గం కావడంతో అక్కడ పాగా వేయాలని టీడీపీ తీవ్రంగా ప్రయత్నిస్తుంది. అలాగే తమ స్థానాన్ని నిలబెట్టుకోవాలని వైసీపీ కూడా అంతే స్థాయిలో శ్రమిస్తుంది. రెండు పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా బరిలో ఉన్నారు. పులివెందుల నుంచి వైసీపీ అభ్యర్థిగా దివంగత మహేశ్వర్ రెడ్డి కుమారుడు బరిలో ఉండగా, టీడీపీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి సతీమణి పోటీలో ఉన్నారు. ప్రచారం ఇరు పార్టీలో జోరుగా కొనసాగిస్తున్నాయి. టీడీపీ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారంలో పాల్గొంటున్నారు. వైసీపీ నుంచి అవినాష్ రెడ్డి, సతీష్ రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యేలు కూడా తమకు శక్తికి మించి గెలుపొందేందుకు పోరాడుతున్నారు. అయితే అధికార బలం ఉపయోగించి టీడీపీ తమపై అక్రమ కేసులు పెడుతుందని, తమ నాయకులను కొట్టి తమపైనే కేసులు పెడుతుందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.. కానీ అదే సమయంలో ఎన్నిక సజావుగా జరిగేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ అన్ని చర్యలు తీసుకుంటుందని, అందులో ప్రభుత్వ జోక్యం ఉండదని టీడీపీ నేతలు అంటున్నారు. అయితే అనేక గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంపై వైసీపీ అభ్యంతరం తెలుపుతుంది. మొత్తం 10 వేలకు పైగా ఉన్న ఓటర్లలో దాదాపు చాలా ఓటర్లు నాలుగు కిలోమీటర్ల దూరంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడాన్ని తప్పుపడుతుంది. ఎన్నికల కమిషన్ ను కూడా కలిసింది. కేవలం రిగ్గింగ్ చేసుకోవడానికే ఇటువంటి చర్యలకు అధికార పార్టీ పాల్పడుతుందని వైసీపీ ఆరోపిస్తుంది. ఎన్నికల కమిషన్ ను కలిసినా అదే గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరినా స్పందిచడం లేదని వైసీపీ నేతలు అంటున్నారు. పులివెందుల ఉప ఎన్నిక బరి నుంచి వైసీపీ తప్పుకుంటుందన్న ప్రచారం జరుగుతుంది. ఎన్నికలు జరగడానికి అంటే ఈ నెల 12వ తేదీన పోలింగ్ కావడంతో ముందుగానే ఎన్నికను బాయ్ కాట్ చేయాలన్న నిర్ణయానికి వైసీపీ నేతలు వచ్చినట్లు వైసీపీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ఎందుకంటే సహజంగా అధికార పార్టీ అన్ని రకాలుగా తమపై ఆధిపత్యం ప్రదర్శించే

# కేబినెట్ లోకి సోమిరెడ్డి...ప్రయత్నాలు

**నెల్లూరు :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చంద్రబాబు కేబినెట్ లోకి చేరడానికి తహతహలాడుతున్నారు. అందుకే వైసీపీకి కౌంటర్ లు ఇవ్వడంలో ముందుంటారు. ఏ విషయంలోనైనా సోమిరెడ్డి ముందుంటున్నారు. వైసీపీ అధినేత జగన్ పై విమర్శలు చేయడంలో ప్రస్తుతం ఉన్న మంత్రుల కన్నా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెంటనే స్పందిస్తూ ఆయన టీడీపీ నాయకత్వం దృష్టిలో పడాలని ప్రయత్నిస్తున్నట్లు కనపడుతుంది. లోకేశ్ ను ఉప ముఖ్యమంత్రిగా చేయాలని, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేయాలని కూడా సోమిరెడ్డి డిమాండ్ చేయడం వెనక మంత్రివర్గంలోకి ఛాన్స్ వస్తుందేమోనన్న ఆశ ఆయనలో స్పష్టంగా కనిపిస్తుందంటున్నారు. తన ప్రత్యర్థి కాకాణి గోవర్ధన్ రెడ్డిని కూడా సుదీర్ఘకాలం జైలులో ఉంచి తన సత్తా చూపారు. వరసగా ఓడిపోయినా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి చంద్రబాబు కేబినెట్ లో మంత్రి పదవి ఖాయం. ఎందుకంటే సింహపురిలో ఆయనే పార్టీలోకింగ్. మరొకరు పోటీ లేరు. కానీ ఈసారి చాలా రోజుల తర్వాత సర్వేపల్లి నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. బలమైన వాయిస్.. సామాజికవర్గం అంతకు మించి పార్టీలో తొలి నుంచి ఉన్న వ్యక్తిగా ఆయనను ఎవరూ కాదనలేరు. అలాంటిది ఈసారి మాత్రం ఆయనకు అనేక రూపాల్లో మంత్రి పదవులకు ఇబ్బందులు కలిగాయి. నెల్లూరు జిల్లా నుంచి నారాయణ ఎన్నిక కావడంతో ఆయనకు ఖచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాల్సి వచ్చింది. అదేసమయంలో పార్టీలో చేరిన ఆనం రామనారాయణరెడ్డికి కూడా మంత్రి పదవి దక్కడంతో సోమిరెడ్డిని పక్కన పెట్టారు. వైసీపీ లోకి వచ్చే నేతల లిస్ట్ బయటకు రెండున్నరేళ్ల తర్వాత... కానీ రెండున్నరేళ్ల తర్వాత అయినా చంద్రబాబు మంత్రి వర్గ విస్తరణ తప్పదని అంటున్నారు. ఎందుకంటే ఇప్పుడున్నమంత్రుల పట్ల చంద్రబాబు అసంతృప్తిగానే ఉన్నారు. అయితే వెనువెంటనే మంత్రివర్గం నుంచి తప్పిస్తే ప్రభుత్వంపై తప్పుడు సంకేతాలువెళతాయని భావించి చంద్రబాబు రెండేళ్ల తర్వాత ఖచ్చితంగా మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు చేస్తారని అంటున్నారు. ఎన్నికల టీంను సిద్ధం చేసుకుంటారని అంటున్నారు. తొలిదఫా యువతకు ప్రాధాన్యత ఇచ్చినా రెండో విడతలో మాత్రం సీనియర్లకు ప్రాధాన్యత ఇస్తారన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. అందుకే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తన వంతు ప్రయత్నంలో భాగంగా అందరికంటే వేగంగా స్పందిస్తున్నారంటున్నారు. మొత్తం మీద సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రయత్నం ఏ మేరకు ఫలిస్తుందన్నది చూడాల్సి ఉంది.

## శభాష్ సానా సతీష్ బాబు



-మొదటిపేజీ తరువాయి

అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు ప్రత్యేక చొరవ చూపి వాకర్ల క్రీడాభిమానుల కోరికను నెరవేర్చారు ఎన్నో సంవత్సరాలుగా వాకింగ్ కోసం ఇబ్బంది పడుతున్న వారికి ఎట్టకేలకు కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజ్ ఆర్ఎంసి గ్రౌండ్లో వాకింగ్ చేసుకోవడానికి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు చొరవతో ఆదివారం ప్రారంభమైంది ఈ సందర్భంగా వాకర్సు క్రీడాకారులు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుని అభినందించారు ఈ కార్యక్రమంలో ఉదయమే సానా సతీష్ బాబు వాకర్స్ తో కలిసి కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ మైదానంలో తిరిగి వాకింగ్ చేసే అవకాశాన్ని కల్పిస్తూ లాంచనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు రాజశేఖర్ శ్రీమతి కర్రీ పద్మశ్రీ మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీఎస్ఎన్ వర్మ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు సీనియర్ సిటిజన్స్ వాకర్సు ఆర్ఎంసి ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఉదయమే మైదానానికి చేరుకొని వాకర్స్ తో కలిసి నడిచారు ఇంకా మైదానంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని క్రీడలు అభివృద్ధికి కూడా తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వాకర్స్ కి క్రీడాభిమానులకు సానా సతీష్ బాబు హామీ ఇచ్చారు

## సరుకు రవాణా మార్గాలకు కేరాఫ్ ఏపీ

-మొదటిపేజీ తరువాయి

కొత్తగా మరిన్ని ప్రాంతాలు అభివద్ధి చెందుతాయి. ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి. తద్వారా సంపద సష్టి జరుగుతుంది. ఈ తరహా సమీకత అభివద్ధి ఎక్కడెక్కడ చేయగలమో..ఏ విధంగా చేయగలమనే అంశాలపై బ్లూ ప్రింట్ సిద్ధం చేసుకోవాలి. ఇదే సమయంలో సరుకు రవాణపై ప్రత్యేక దష్టి సారించాలి. రోడ్డు, రైలు, ఎయిర్ కార్గో, ఇన్ ల్యాండ్, మారి టైమ్ కార్గోలకు ఏపీనే కేంద్రంగా ఉండాలి. తక్కువ వ్యయం అయ్యే మార్గం ద్వారా సరుకులను రవాణా చేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఉత్తర%-%దక్షిణాది రాష్ట్రాలకు వెళ్లాలంటే ఏపీనే కేంద్రం. ఇలాంటి పరిస్థితుల్లో ఏపీలో అన్ని రకాల సరుకు రవాణా మార్గాలు అందుబాటులో ఉంటే...అభివద్ధి వేగంగా జరుగుతుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులకు అనుసంధానంగా నేషనల్ హైవే కనెక్టివిటీ, రైల్ కనెక్టివిటీ ఉండేలా చూసుకోవాలి. రోడ్లపై ఎక్కడా పాత్ హెూల్స్ లేకుండా ఉండాలి. అలాగే ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కనెక్టివిటీ కూడా ఉంటే...రాష్ట్రం నుంచే సరుకు రవాణా ఎక్కువగా జరుగుతుంది. కేంద్రం వద్ద నేషనల్ హైవేలకు, రైల్వేలకు నిధుల కొరత లేదు. మనం ప్రణాళికలు సిద్ధం చేసుకుని ప్రతిపాదనలు పంపితే వాటిని ఇవ్వడానికి కేంద్రం సిద్దంగా ఉంది. దీన్ని మనం సద్వినియోగం చేసుకోవాలి." అని చంద్రబాబు సూచించారు. పెట్టుబడులను మరింతగా ఆకర్షించేందుకు వీలుగా మారిటైమ్ విధానంలో మార్పులు చేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. పోర్టులు, టెర్మినల్స్, షిప్ బిల్డింగ్ యూనిట్లు, అంతర్గత జల రవాణా మార్గాలు, క్రూయిజ్ టెర్మినళ్ల ఏర్పాటు చేసేందుకు మార్గం సుగమం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రం అమలు చేస్తున్న షిప్ బిల్డింగ్ క్లస్టర్ స్కీం పాలసీకి అనుగుణంగా మారిటైం పాలసీలో మార్పులు చేసుకోవాలని అధికారులు చెప్పారు. ఈ మేరకు అవసరమైన మార్పులు చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. అలాగే షిప్ బిల్డింగ్ యూనిట్ల నిర్మాణం కోసం మచిలీపట్నం, మూలపేట, చినగంజాం వంటి ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్ యూనిట్ల ఏర్పాటుకు కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ "రాష్ట్రంలో షిప్ బిల్డింగ్ యూనిట్లు ఎన్ని చోట్ల ఏర్పాటు చేయడానికి అనువుగా ఉంటుందో చూడాలి. పోర్టుల నిర్మాణం, షిప్ బిల్డింగ్ యూనిట్ల నిర్మాణం చేసే సమయంలో స్థానిక మత్స్య కారులకు ఇబ్బంది లేకుండా చూడాలి. మత్స్య కారులకు సంబంధించిన పనిముట్లు, పరికరాలను పెట్టుకోవడానికి వీలు కల్పించేలా ఉండాలి. కంటైనర్ పోర్టుల ఏర్పాటు, అభివద్ధి పై మీద మరింత దష్టి పెట్టాలి. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల కంటైనర్ పోర్టు తమిళనాడుకు వెళ్లిపోయింది. అలాంటి పరిస్థితులు రాకూడదు." అని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆర్డీటీ కోసం కదిలిన దండు

-మొదటిపేజీ తరువాయి

చూపుతున్న నేపథ్యంలో జిల్లా ఎమ్మెల్యేలు స్పందించారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, సత్యకుమార్ యాదవ్ ద్వారా కేంద్ర హెూం మంత్రిత్వ శాఖకు ఈ విషయంపై విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఇది ఇంకా పెండింగ్ లో ఉండటంతో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్ర, దగ్గుపాటి ప్రసాద్, ఎం.ఎస్.రాజు, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ లు ఢిల్లీకి వెళ్లారు. అక్కడ జిల్లాకు చెందిన ఎంపీలు పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణతో కలిసి ఏపీకి చెందిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, పార్లమెంట్ నందు టి.డి.ఎల్.పి నేత లావు కృష్ణదేవరాయలు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు బీద మస్తాన్ రావుమరియు ఏ.పీ ఎంపీలతో భేటి అయ్యారు. ముందుగా ఆర్డీటీ అందిస్తున్న సేవా కార్యక్రమాల గురించి జిల్లా ఎమ్మెల్యేలు ఎంపీలకు వివరించారు. అనంతరం హెూం మంత్రి అమిత్ షాను కలిసి తెలుగుదేశం బృందం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హెూంమంత్రికి ఆర్డిటి చేస్తున్న సేవలను వివరించారు. గత 50ఏళ్లుగా తీవ్ర కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాలో అందిస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ఇక్కడ ప్రజల జీవన విధానం వారు తెచ్చిన మార్పులు.. ప్రస్తుతం కొనసాగుతున్న వైద్యం, విద్యకు సంబంధించిన సేవా కార్యక్రమాల గురించి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జిల్లా ఎంపిలు, ఎమ్మెల్యేలు కూలంకశంగా వివరించారు. ఆర్డీటీ సేవలు ఆగిపోతే జిల్లాలో కొన్ని వేల కుటుంబాలపై ఆ ప్రభావం ఉంటుందన్నారు. ఇప్పటికే ఆర్డీటీ ఇందుకు సంబంధించి దరఖాస్తు చేసుకోగా.. అది పెండింగ్ లో ఉందని తెలియజేశారు. దీనిపై అమిత్ షా సానుకూలంగా స్పందించారు. అన్ని అంశాలు పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆర్డీటీ విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూలమైన నిర్ణయం ఉంటుందని ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. ఆర్డీటీ అందించే సేవల గురించి అమిత్ షాకు పూర్తి స్థాయిలో వివరించామన్నారు... ఆర్డిటికీ తప్పకుండా న్యాయం జరుగుతుందని అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని త్వరలోనే ఆర్డిటి సమస్య పరిష్కారం అవుతుందని పరిటాల సునీత కాలువ శ్రీనివాస్ పరిటాల శ్రీరామ్ అన్నారు

## మహిళలకు 'ఉచిత బస్సు'.. వైకాపా ఓర్చుకోలేకపోతోంది

-మొదటిపేజీ తరువాయి

సంబంధించి విధివిధానాలు విడుదలైన సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. "ఆర్టీసీ బస్సుల్లో మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రయాణికుల సౌకర్యవంతమైన ప్రయాణం కోసం సిబ్బందిని పెంచుతున్నాం. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఈ పథకం పూర్తిస్థాయిలో అమలులో ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, మెట్రో, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులే 74 శాతం నడుస్తున్నాయి.

# 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## : ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ.

**అంకుశం న్యూస్ అనంతపురము, ఆగస్టు 11 :** ఈ నెల 15 న జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించే 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం నందు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లిఖార్జునుడు,రామ్మోహన్ ల తో కలసి ఈ నెల 15 న పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించే 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లకు సంబంధించి సంబంధిత శాఖ ల అధికారులతో సమన్వయ సమావేశము నిర్వహించచారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ...ఈ నెల 15 న జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించే 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పక్కాగా ఈ నెల 14 సాయంత్రాని కల్లా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎలాంటి చిన్న లోటుపాట్లకు తావు లేకుండా నిర్వహించాడానికి అన్ని





ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రౌండ్ నందు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, జెండా వందనం, కవాతు ఏర్పాట్లను పోలీస్ శాఖ, కార్యక్రమం నిర్వహణ పూర్తి చేయాలని, ప్రోటోకాల్ ను అనంతపురము ఆర్డీఓ చూడాలని, తహసీల్దార్ అనంతపురం వారు సీటింగ్ ఏర్పాట్లను తదితర ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.

విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమ నిర్వహణ డిఈఓ,పి డి డిఆర్డీఏ చూడాలని, ప్రథమ చికిత్స కేంద్రం మరియు అత్యవసర వైద్య సేవల ఏర్పాట్లను చేయాలని డి యం & హెచ్ ఓ ను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ పెరేడ్ గ్రౌండ్ నందు పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి ఏర్పాటు ఉండేలా చూడాలని, అగ్నిమాపక శాఖ వారు ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశం ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, హౌసింగ్ పిడి శైలజ, డిటిసి వీర్రాజు, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారి శ్రీనివాసరావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.ఆత్మారావు, డిఈఓ ప్రసాద్ బాబు, ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్, శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ 25వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- డి.చిన్నప్ప యాదవ్
- సీపీఐజిల్లాకార్యవర్గ సభ్యులు

**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 11:** ప్రజా సమస్యల పరిష్కారానికి పేదలకు అండగా నిరంతరం ఉద్యమాలు చేసేదిభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అగ్రభాగములో ఉంది. ఆగస్టు 12,13 తేదీలలో జరుగు అనంతపురము జిల్లా 25 వ,మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లాకార్యవర్గ సభ్యులు డీ. చిన్నప్ప యాదవ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ! భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల క్రితం భారతీయులను, బ్రిటిష్ బానిసత్వం నుండి విముక్తి కలిగించాలని కుల వివక్షత, మతం మూఢవిశ్వాసాలను, నిరక్షరాస్యతను పారదో లేందుకు వీరోచిత పోరాటాలు సల్పిన చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. 1925 సంవత్సరం డిసెంబర్ 26వ తేదీన ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ నగరంలో సిపిఐ పార్టీ ఆవిర్భవించిననాటి నుండి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం సోషలిజం స్థాపనకై కష్టజీవుల రాజ్య స్థాపనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఏకైక రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అగ్రభాగంలోఉందన్నారు.

పెద్ద బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించిందని, దేశంలో అనేక ప్రజాహిత చట్టాలైన భూ సంస్కరణల చట్టం, రాజభరణాలు రద్దు, వెట్టి చాకిరి విముక్తి, జమీందారీ, జాగిర్దారి విధానాలను రద్దు వివిధ పోరాటాలు సాగించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా 25వ మహాసభలు అనంతపురం నగరంలో రేపుఆర్ట్ కాలేజీ గ్రౌండ్ ఉదయము 10~30గఃనుండి భారీఎత్తున ర్యాలీ తోబయలుదేరి, K S R కాలేజీ దగ్గర బహిరంగసభ జరుగుతుంది ముఖ్యఅథితులుగా కామ్రేడ్ సీపీఐ రాష్టకార్యదర్శి కా" రామక్రిష్ణగారు హజరౌతారు, ఎల్లుండి కనకదాసు కళ్యాణ మండపము నందు ప్రతినిధుల సభ




జరుగుతుంది కావున, 25వ, జిల్లా మహాసభలకు సిపిఐ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సానుభూతి పరులు, ప్రజా సంఘాలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో సిపిఐమండల కార్యదర్శి మధు యాదవ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి చేనేత మధు ,వెంకటరాముడు, రామాంజనేయులు, బాలిరెడ్డి, , పెద్దన్న, అదెన్న, రమణయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు దేశభక్తిని కలిగి ఉండాలి...






- దేశభక్తిని చాటి చెప్పేలా హర్ ఘర్ తిరంగా.....
- ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ

**అంకుశం న్యూస్ అనంతపురం, ఆగస్టు 11:** సమాజంలోని ప్రతి పౌరుడు దేశభక్తిని కలిగి ఉండాలని, దేశభక్తిని చాటి చెప్పేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ తెలిపారు.

సోమవారంఉదయంఅనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలోహర్ ఘర్ తిరంగా కార్యక్రమం లోభాగంగా నిర్వహించిన మోటార్ బైక్ ప్రదర్శన ర్యాలీని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక రోడ్లు, భవనాల శాఖ (ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్) విశ్రాంతి అతిథి గృహం నుండి మోటార్ బైక్ ర్యాలీబయలుదేరి సప్తగిరి సర్కిల్ మీదుగా టవర్ క్లాక్ వరకు కొనసాగింది. మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగసిబ్బందితో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు తదితరులు ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే ఇన్చార్జ్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్ కూడాఎంతో ఉత్సాహంగా మోటర్ బైక్ లను నడుపుతూ ఆహుతులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆగస్టు 2 నుండి 15 వరకు దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతున్నట్లు తెలిపారు. మనఅనంతపురం జిల్లాలో కూడా తిరంగా యాత్ర, తిరంగా సెల్ఫీలు, తదితర తిరంగా ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ పిలుపునిచ్చారు. అనంతరం టవర్ క్లాక్ వద్ద హర్ ఘర్ తిరంగా సెల్ఫీ పాయింట్ లో ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటకశాఖ అధికారి జయ కుమార్, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, ఈ ఈ లు షాకీర్, చంద్రశేఖర్, బి.ఎల్. నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో ఆగస్టు 16న గోకులాష్టమి ఆస్థానం, 17న ఉట్లోత్సవం

**అంకుశం న్యూస్ తిరుపతి ఆగస్టు 11:** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారిని సాక్షాత్తు ద్వాపరయుగపురుషుడైన శ్రీకృష్ణునిగా స్మరించుకుని ఆగస్టు 16వ తేదీన శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు.శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి ముఖ మండపంలో రాత్రి 8 నుండి 10 గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా బంగారు సర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామివారిని వేంచేపు చేసి నివేదనలు సమర్పిస్తారు. శ్రీ ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు, శ్రీకృష్ణస్వామివారికి ఏకాంత తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశారాధనం చేపడతారు.ఆగస్టు 17న తిరుమలలో ఉట్లోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఈ ఉత్సవాన్ని తిలకించడానికి శ్రీ మలయప్పస్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామివారు మరో తిరుచ్చిపై తిరుమాడ వీధులలో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని ఉట్లను కొడుతూ భక్తులకు ఆనందాన్ని పంచుతారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 17న శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆర్జితసేవలైన ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

## కోనసీమలో వద్దు కాకినాడే ముద్దు అంటూ మున్సిపల్ తీర్మానం కోరుతూ చైర్ పర్సన్ కి వినతి పత్రం



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 11:** రామచంద్రపురం నియోజవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని కోరుతూ రామచంద్రపురం మున్సిపాలిటీ తీర్మానం చేయాలంటూ మాగాపు అమ్మి రాజు తదితరులతో కూడిన న్యాయవాదులు మరియు ఇతర నాయకులు ఆధ్వర్యంలో సోమవారం రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్ కు వినతి పత్రం అందించారు. ఇదే కార్యక్రమంలో రామచంద్రపురం మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు అందరూ ..కూడా రామచంద్రపురం నియోజవర్గం కాకినాడలో కలపాలని తీర్మానానికి కట్టుబడి ఉన్నామని మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు అందరూ ఇప్పటికే తమ మున్సిపల్ బాడీ అంతా..ఈ విషయానికి ఆమోదం తెలుపుతున్నామని తీర్మానం కూడా చేయనున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మాగాపు అమ్మిరాజు దోమ్మ లపాటి సత్యనారాయణ బండి శ్రీనివాసరావు గాలింకి చిట్టిబాబు గుబ్బల శ్రీనివాస్ కలిదిండి కిరణ్ బొమ్ము మోహన్రావు తదితర న్యాయవాదులు పాల్గొన్నార దివ్యాంగుల ఐక్యవేదిక నాయకుడు పలివెల రాజు కోనసీమలో వద్దు కాకినాడలో ముద్దు అంటూ నినాదాలు చేశారు.

## ఎస్.బి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

- ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్య నారాయణరెడ్డి, డాక్టర్ జి.ఎస్.ఎన్.రెడ్డి





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 11:** అర్తమూరు గ్రామానికి చెందిన ఎస్.బి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సత్తి బులిస్వామి రెడ్డి 73వ పుట్టినరోజు, చారిటబుల్ ట్రస్ట్ 30వ వార్షికోత్సవ వేడుకలు ముఖ్య అతిథులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అన్ని రంగాల్లో మహిళలు ఎదగాలని గ్రామ గ్రామాన ట్రస్ట్ స్థాపించి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా మహిళలకు కుట్టు మిషన్లు మరియు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ సత్తి రామకృష్ణారెడ్డి, రాయవరం చాణక్య నర్సింగ్ హోమ్ అధినేత గొలుగూరి సత్యన్నారాయణ రెడ్డి,ద్వారపూడి ఎస్ ఎల్.కనకరాజు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఎస్ ఐ హాస్పిటల్ లో అంబులెన్స్ లు ప్రారంభించిన మంత్రి సుభాష్





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 11:** ఎన్టీఆర్ జిల్లా గుణదలలోని ఈ ఎస్ ఐ హాస్పిటల్ కి కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద అంబులెన్స్ లు వితరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్ & వైద్య బీమా సేవ శాఖ మంత్రి శ్రీ వాసంశెట్టి సుభాష్ . ముఖ్య అతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా ఈ ఎస్ ఐ హాస్పిటల్ కు అంబులెన్సు లు అందజేయడం జరిగింది. గౌరవ మంత్రివర్యులు ఎస్ బి ఐ బ్యాంక్ వారితో సంప్రదించి సిఎస్ఆర్ ఫండ్స్ సుమారు 42 లక్షలు తో ఆధునాతన టెక్నాలజీ తో అంబులెన్స్ ఏర్పాటు, ఇప్పించడం జరిగింది. అనంతరం మంత్రి మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మరి మరింత అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. ఈ అంబులెన్స్ లో అనుభవిజ్ఞులైన వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిల్డింగ్ కన్స్ట్రక్షన్ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి,లేబర్ కమిషనర్ శేషగిరి బాబు ఎస్ బి ఐ బ్యాంక్ రీజనల్ బ్యాంక్ మేనేజర్,గుణదల ఈఎస్ఐ హాస్పిటల్ సూపరడెంట్ డాక్టర్ వి జ్యోతి ,ఈఎస్ఐ డైరెక్టర్ వి. ఆంజనేయులు తదితరులు పాల్గొననున్నారు.

# కోటపాటి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే
# డాక్టర్ ఉగ్ర, కోటపాటి, ఇరిగినేని, దారపనేని, బైరెడ్డి, గుర్రం




**కనిగిరి ఆగస్టు 11 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం బొట్లగూడూరు తెలుగుదేశం పార్టీ నాయకులు కోటపాటి నరసింహారావు శ్రీమతి వెంకట రమాదేవి దంపతుల జేష్ఠ పుత్రుడు చిరంజీవి లోకేష్, పీసీ పల్లి మండలం పిసి పల్లి గ్రామ వాస్తవ్యులు వీరపనేని చెన్నారావు, శ్రీమతి రమణమ్మ దంపతుల ఏకైక కుమార్తె అనూష వివాహ వేడుకలు పామూరు పట్టణంలోని పువ్వాడి కన్వెన్షన్ హాలులో ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టిడిపి నాయకులు ఇరిగినేని రవీంద్రబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, మోపాడు టిడిపి నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో అడుసుమల్లి నరసింహారావు, యోగానంద్, దేవరపు మాల్యాద్రి,మోపాడు రిజర్వాయర్ నీటి సంఘం చైర్మన్ చుంచు కొండయ్య, వైస్ చైర్మన్ మోరు బోయిన నరసింహారావు, బొట్లగూడూరు మాజీ సర్పంచులు మాలకొండ రాయుడు, విశాలమ్మ, మోపాడు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు మోరుబోయిన గిద్దయ్య యాదవ్, డాక్టర్ కోటపాటి చంద్రశేఖర్ ,దారపనేని సుబ్బారావు, యరసింగు రాయుడు, డీఎంకే రాయుడు (చినరాయుడు) అనపర్తి వెంకటేశ్వర్లు, కమ్మ లక్ష్మయ్య చౌదరి, అనపర్తి శశి, రాయవరపు శ్రీకాంత్, పాలపర్తి వెంకటేశ్వర్లు, కోట చిన్న వెంకటేశ్వర్లు, కౌలూరి ఖాజా రహమతుల్లా, తడికమల్ల సుబ్బారావు, కోటపాటి వారి బంధుమిత్రులు, వీరపనేని వారి బంధుమిత్రులు, దేవరపు వారి బంధుమిత్రులు, కమ్మవారి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

# జవాబుదారీగా వ్యవహరించి
# పిటీషన్లకు పరిష్కారం చూపండి




- జిల్లా ఎస్పీ పి.జగదీష్
- పోలీస్ శాఖ కార్యక్రమానికి 74 పిటీషన్లు

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఆగస్టు 11** :అనంతపురం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులను జవాబుదారీగా వెంటనే పరిష్కారం చూపాలని ప్రజలకు న్యాయం చేయాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఈరోజు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక (PGRS ) " కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి 74 పిటీషన్లు స్వీకరించారు. జిల్లా ఎస్పీపి జగదీష్ జిల్లా నలుమూల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడారుజిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి పరిష్కారం చూపారు. కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, రస్తా తగాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని... వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పి జగదీష్ అధికారులకు ఆదేశించారు. సదరు పిటీషన్లపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు పోలీసు కార్యాలయానికి పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ జగదీష్ తో పాటు మహిళా విభాగం డీఎస్పీ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు

## అనపర్తి సొసైటీ అధ్యక్షుడిగా దత్తుడు శ్రీను, కుతుకులూరు సొసైటీ అధ్యక్షునిగా సుబ్బారెడ్డి




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 11:** అనపర్తి నియోజకవర్గం కేంద్రమైన అనపర్తి వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షకున్నిగా అనపర్తి గ్రామానికి చెందిన కొవ్వూరి శ్రీనివాసరెడ్డి ( దత్తుడు శ్రీను),కుతుకులూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్ష కునిగా నల్లమిల్లి సుబ్బారెడ్డి లను నియమితులయ్యారు, వీరు ఇరువురు నల్లమిల్లి కుటుంబానికి విధేయులుగా గుర్తింపు పొందారు పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా నల్లమిల్లి కుటుంబానికి అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషిచేసి మంచి గుర్తింపు పొందారు, పార్టీ ఆవిర్భావం నుండి దత్తుడు శ్రీను తెలుగుదేశం పార్టీలోనే కొనసాగారు, అధ్యక్షకులుగా నియమితులైన కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, నల్లమిల్లి సుబ్బారెడ్డి లను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి లు అభినందించారు.

# ఆంధ్రప్రదేశ్ నుంచి
# సరైన ప్రతిపాదనలు అందలేదు

- కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా వెల్లడి
- క్రీడలలో మానవ వనరుల అభివృద్ధి పై కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ను ప్రశ్నించిన ఎంపీ కేశినేని శివనాథ్




**అంకుశం ప్రతినిధి విజయవాడ ఆగస్టు 11:** గత మూడు సంవత్సరాలలో కేంద్రం అమలు చేస్తున్న "క్రీడల మానవ వనరుల అభివృద్ధి" పథకం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఎవరికీ ఫెలోషిప్, సదస్సు లేదా పరిశోధన నిధులు లభించలేదని లోక్‌సభలో కేంద్ర క్రీడల మంత్రి డా. మాన్సుఖ్ మాండవియా వెల్లడించారు. లోక్ సభలో సోమవారం ఎంపీ కేశినేని శివనాథ్ క్రీడలలో మానవ వనరుల అభివృద్ధి పై కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ ను ప్రశ్నించగా, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా లిఖిత పూర్వంగా బదులిచ్చారు. ఈ పథకం ద్వారా క్రీడాకారులు, కోచ్‌లు, సాంకేతిక నిపుణులు, విద్యార్థులు, పరిశోధకుల నైపుణ్యాలు, జ్ఞానం పెంచడానికి ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని, 2022-23 నుండి 2024-25 వరకు దేశవ్యాప్తంగా కేవలం ఇద్దరే ఫెలోషిప్ పొందగా, వారిలో ఎవరూ ఆంధ్రప్రదేశ్‌కి చెందిన వారు లేరనే విషయాన్ని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. గత మూడు ఏళ్లలో దేశవ్యాప్తంగా 2 ఫెలోలు, 47 సదస్సులు, 12 పరిశోధన ప్రాజెక్టులకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ పథకం డిమాండ్ ఆధారంగా నడుస్తుందని, అందిన ప్రతిపాదనల ప్రకారమే నిధులు కేటాయిస్తామని మంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి సరైన ప్రతిపాదనలు అందకపోవడం వల్ల ఈ రాష్ట్రానికి లబ్ధిదారులు లేనట్లు స్పష్టమవుతోందన్నారు.

## టీటీడీకి రూ.20 లక్షలు విరాళం

**అంకుశం ప్రతినిధి తిరుమల ఆగస్టు 11:** బెంగుళూరుకు చెందిన చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ఎస్.ఎన్.వి.ఎల్. నరసింహ రాజు అనే భక్తుడు సోమవారం టీటీడీ ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు, ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాత ప్రతినిధి మోహన్ కుమార్ రెడ్డి తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవోసి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం చెక్కులను అందజేశారు.



## అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.

- జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి , ఆగస్టు,11 :** తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను.. అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య, డిపివో సమత హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో పుట్టపర్తి- 89 , పెనుకొండ-59 , ధర్మవరం-55, మరియు కదిరి-23 అర్జీలు, మొత్తం 226 అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలిపారు.

## కాపవరం నుండి దుప్పలపూడివరకు బి.టి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 11:** బిక్కవోలు మండలం కాపవరం లో నాబార్డ్ నిధులు 2 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయబోయే ఎన్నాళ్ళ గానో అబివృద్ధి కి నోచుకోని కాపవరం నుండి దుప్పలపూడి వరకు బి.టి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.ఈ కార్యక్రమంలో అనపర్తి, బిక్కవోలు మండల, కాపవరం, దుప్పలపూడి గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం సందర్బంగా గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 11:** అనపర్తి మండలం రామవరంలో ఆగస్టు 12 వ తేదీ అంతర్జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా గోడ పత్రికను ఆవిష్కరించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, డాక్టర్స్ పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కు దక్కిన అరుదైన అవకాశం

- ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సెక్రటరీ జనరల్ గా డి సోమ సుందర్



**అంకుశం న్యూస్ విజయవాడ ఆగస్టు 11:** ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ( iju) లో ఆంధ్రప్రదేశ్ కు అరుదైన అవకాశం దక్కింది... iju సెక్రటరీ జనరల్ గా రాష్ట్రానికి చెందిన apuwj పూర్వపు అధ్యక్షులు డి. సోమసుందర్ ఎంపిక కాబోతున్నారు.. ఆ మేరకు సోమవారం సాయంత్రం సోమసుందర్ గారు నామినేషన్ దాఖలు చేశారు.. పాట్నా లో ఎన్నికల ప్రధాన అధికారి మహేష్ సిన్హా కు సోమసుందర్ తన నామినేషన్ అందజేశారు.. సోమసుందర్ నామినేషన్ ను apuwj, tuwj తో పాటు 17 రాష్ట్రాలు బలపర్చాయి.... iju అధ్యక్ష పదవికి ప్రస్తుత సెక్రటరీ జనరల్ బల్విందర్ సింగ్ నామినేషన్ దాఖలుచేశారు... రెండు పదవులకు ఒకొక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావటం తో వీరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది.... iju అధ్యక్షుడు కే. శ్రీనివాసరెడ్డి, మాజీ అధ్యక్షుడు s n సిన్హా ల సమక్షం లో వారు నామినేషన్ లు దాఖలు చేశారు.. apuwj అధ్యక్షుడు ఐ. వి. సుబ్బారావు కార్యక్రమానికి హాజరై సోమసుందర్ గారితో నామినేషన్ వేయించారు. కార్యక్రమంలో tuwj అధ్యక్షుడు విరాహత్ ఆలీ , iju ఉపాధ్యక్షుడు అమర్ మోహన్, బిహార్ రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి కమల్ కాంత్ సహాయ్ ఇతర నాయకులు పాల్గొన్నారు..